# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 01, సెప్టెంబర్ 2024 పేజీలు - 8




## కల్వకుర్తి లిఫ్ట్ ప్రాజెక్టు ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ డివిజన్, మేజర్ న్యూస్ : డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగవుతున్న పంట పొలాలకు సాగునీటిని తప్పక అందిస్తామని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. పంటకాలం మొత్తం నీళ్లు అందవేమోనని రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. డిండి ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గిన విషయాన్ని ముందే గమనించామని, విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డిండి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నింపుతామని హామీ ఇచ్చారని, సంబంధిత అధికారులను సైతం ఆదేశించారన్నారు. వెంటనే స్పందించి అధికారులను ఆదేశించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, నీటి పారుదల శాఖ మంత్రివర్యులకు దేవరకొండ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం మొదలుకొని వరకు అధికారులందరూ కార్యస్థానంలోనే ఉండాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు గాను ముఖ్యమైన కార్యాలయాలైన జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు ట్రాన్స్కో, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఇరిగేషన్, మున్సిపల్ మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని, 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని నియమించి 3 షిఫ్టులు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లను ప్రజలకు తెలిసే విధంగా మీడియా ద్వారా సమాచారం అందించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితు లలో ప్రజలకు హాని జరగకూడదని ప్రత్యేకించి నదులు, వాగులు, వంకల లో ఎవరు కొట్టుకుపోకుండా చూడాలని, అదేవిధంగా ఇండ్లు పడిపోవడం కారణంగా చనిపోవడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల చనిపోవడం లాంటివి జరగడానికి వీలు లేదని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్య దర్శులు గ్రామంలోనే ఉండాలని గ్రామంలో తలెత్తే పారిశుద్య సమస్యలు, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని ఆదేశించారు. ఎక్కడైె నా వాగులు, వంకలు పొర్లుతున్నట్లైయితే ప్రజలు వాటిని దాటే సాహసం చేయకుండా నిలువరించాలని, అలాగే అక్కడ హెచ్చరిబ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఆ దారి గుండా ప్రయాణించకుండా ట్రాఫిక్‌ని మళ్లించ డం, లేదా వరద ఉధృతి తగ్గిన తర్వాత వెళ్లేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిపిఓ మురళి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ సంబంధానికి అడ్డుతొలగించుకోవడం కోసం

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

### డిఎస్పీ శివరాం రెడ్డి




*నల్గొండ జిల్లా బ్యూరో*

బుధవారం రాత్రి 11 గంటల సమయంలో హైటెక్ కాలనీలో అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడనే కోపంతో పథకం ప్రకారం జరిగిన ఓర్సు వెంకన్న హత్య కేసులో శనివారం నిందితులు అయిన ఓర్సు వెంకన్న భార్య అయిన మైసమ్మ, ఆమె ప్రియుడు కండె భిక్షం లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. నిందితుల వివరాలు ఎ-1 ఓర్సు మైసమ్మ (45) భర్త వెంకన్న హైటెక్ కాలని ముషంపల్లి రోడ్, నల్గొండ ఎ-2 కండె భిక్షం(35) తండ్రి రాము లు, వృత్తి బోర్ మెకానిక్, గ్రామం వెలుగుపల్లి నల్గొండ 28.08.2024 రోజున రాత్రి సమయంలో మద్యం కోసం ఓర్సు వెంకన్న బయటకు వెళ్లిన సమయంలో కండె భిక్షం మైసమ్మతో సన్నిహితంగా ఉండడం చూసి వెంకన్న పట్టుకుందామనే సరికి భిక్షం పారిపోగా అక్కడే ఉన్న భార్య మైసమ్మను వెంకన్న కొట్టబోతుండగా ముందుగా అనుకున్న విధంగా తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతో కండే భిక్షం ప్రోత్సాహంతో బాగా మద్యం మత్తులో

మిగతా 2లో

## దేవాలయంనందు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

### డిఎస్పీ కొలను శివరాం రెడ్డి




*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ జిల్లాలో వరుసగా దేవాలయం నందు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి శనివారం ఉదయం పక్కా సమాచారంతో నల్గొండ సిసిఎస్, మునుగోడు పోలీసు వారు సంయుక్తంగా మునుగోడు పిఎస్ పరిదిలోని జమస్తాన్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనములు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా నల్గొండ నుండి మునుగోడు వైపు వెళ్తున్న ఆటోలో వెళ్లుచున్న ఇద్దరు వ్యక్తులను ఆపి వారిని విచారించగా, వారు పట్ట పగలే భక్తుడిలా మొక్కి రక్కి చేసి రాత్రి వేళల్లో దొంగతనాలు చేశామని, మరళ దొంగతనం చేయాలని ఈ రోజు రె క్కి నిర్వహించేందుకు వెళ్తున్నామని తెలిపారు. వీరు నల్గొండ పిఎస్ పరిధిలోని 3 దేవాలయాలలో, కనగల్ పిఎస్ పరిధిలోని 3 దేవాలయాలలో, నార్కట్‌పల్లి పిఎస్ పరిధిలోని 2 దేవాలయాలలో, మునుగోడు, తిప్పర్తి, వేములపల్లి, చండూర్, కట్టంగూర్, హాలియా, పిఎస్ పరిధిలోని ఒక్కో దేవాలయంలో మొత్తంగా 14 దేవాలయాలలో చోరిలకు పాల్పడినట్లు తెలిపారు. దోచుకున్న సొత్తును ఇద్దరు నిందితులు అంబేద్కర్ కాలనీ, కేశరాజుపల్లి గ్రామం తిప్పర్తి మండలంలోని గల తమ నివాసంలో దాచిపెట్టినట్లు తెలిపారు. నిందితుల ఇండ్ల వద్ద వారు

మిగతా 2లో

## కోదాడలో రాత్రి బీభత్సం సృష్టించిన వర్షం

- పలు వార్డులలో అతలాకుతలం - లోతట్టు ప్రాంతాలు జలమయం - ఇండ్ల చుట్టూ చేరిన వరద నీరు
- కోదాడ మున్సిపాలిటీ పాత భవనంలోకి చేరిన వరద - వరద నీటి మధ్యన మున్సిపాలిటీ ఫైల్స్, బీరువాలు





కోదాడ మున్సిపల్ పాత కార్యాలయంలో వరద నీటి మధ్యన బీరువాలు, ఫైల్స్

కోదాడ, మేజర్‌న్యూస్ : తుఫాను ప్రభావంతో కోదాడలో శనివారం రాత్రి వర్షం బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి మొదలైన భారీ వర్షం ఏకధాటిగా నాలుగు గంటలకు పైగా కురిసింది. దీంతో కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలని జలమయమయ్యాయి. పట్టణ శివారు చుట్టూ ఉన్న నివాసాల చుట్టూ వర్షపు చేరింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. పట్టణ పరిధిలోని ప్రధాన రహదారితో పాటు వీధులన్నీ మోకాళ్ళ లోతుకు పైగా వరద ప్రవహిస్తుండడంతో పట్టణంలోని వాగులన్నీ రోడ్లపైకి ప్రవహిస్తు న్నాయి. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయంలోని పాత భవనంలోకి ముఖాలలోతూ పైగా వర్షం నీరు చేరింది. ఆ కార్యాలయంలో ఉన్న మున్సిపాలిటీ రికార్డ్స్ వరదనీటి మధ్యన చిక్కుకున్నాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది హుటాహుటిన అక్కడ చేరు పాత కార్యాలయంలో చేరిన నీటిని బయటికి పంపించే ప్రయత్నం చేపట్టారు. వర్ష బీభత్సంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలకు సిబ్బందితో సహా జెసిబిలను తరలించారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఇబ్బంది కలుగుతుంది.

అనంతగిరి మండలంలోని పాలారం ఎస్సీ కాలనీలోని ఇలలోకి వరద చేరటంతో ఇళ్లలోని వస్తువులు వరదచేరింది. తెల్ల బండ తండాలో రెండు ఇల్లు కూలిపోయాయి. అన్ని గ్రామాల్లో రోడ్లపై వరదలు ప్రవహిస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ జ్యోతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మల్లేపల్లికి చెందిన వలిగొండ గ్రామపంచాయతీ వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న పల్లెర్ల మారయ్య (55) శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను డాక్టర్ దాసరి జ్యోతి పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మారయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శనివారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఎన్‌పిఆర్‌డి గ్రామ కమిటీ అధ్యక్షులు కాసుల మల్లేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రైల్వేలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు మినహాయింపు చేయాలనీ నిర్ణయం చేస్తే కోర్ట్ తీర్పుతో వెనక్కి తగ్గిందన్నారు. ఎంపీ నిధులలో వికలాంగులకు కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. రైల్వేలో రాయితీ పాసులు రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని, దేశ వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో మానసిక వికలాంగులకు హోమ్స్ నిర్మించాలని 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టంలో ఉంది కానీ అమలు చేయలేదన్నారు. 2016 -17 మానసిక వికలాంగుల చట్టం, నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసి వంటి చట్టాలు అమలు పట్ల పర్యవేక్షణ లేదు, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల పెన్షన్ ఎందుకు చెల్లించడం లేదని అన్నారు. పెన్షన్ రాకపోవడం వలన ఆసరా లబ్ది దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆముదాల సుజాత, ఉపాధ్యక్షురాలు జుర్రి పద్మ, కోశాధికారి శ్యామల, సహాయ కార్యదర్శి సురేష్, అందెల జ్యోతి, కుడిశాల శంకరయ్య, బంధారపు సురేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న ఓర్సు వెంకన్నను మైసమ్మ రాయిపై బలంగా నెట్టేసి ఆపై అతని మీద కూర్చుని గొంతు నులిమి హత్య చేసి పారిపోయింది. పోలీసులకు దొరకకుండా నల్గొండ పట్టణం నుండి పారిపోవుటకు ప్రయత్నించుచుండగా ఈ రోజు పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి త్వరితగతిన నిందితులను పట్టుకున్న నల్గొండ డిఎస్పీ పర్యవేక్షణలో నల్గొండ వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సందీప్, ఏఎస్ఐ వెంకటనారాయణ, సిబ్బంది శ్రీకాంత్, షకీల్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కుల గణన నిర్విఘ్నంగా కొనసాగాలి

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు ధమాషా మేరకు రిజర్వేషన్లు అమలు కావాలి

## మూడేళ్ల పదవి కాలం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చింది

## కుల గణనకు ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి ఇచ్చాం






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లకు నిర్దిష్ట ప్రణాళికలు అందజేశాం. మూడేళ్ల పదవి కాలంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా అంకిత భావంతో పనిచేయగలిగానని డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. పదవులు నిర్వహించడం తన జీవితంలో కొత్తవి కాదని ఏ జాతుల హక్కుల కోసం కృషి చేశానో ఆ వర్గాలకు చెందిన బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేయడం తన జీవితంలో మధుర ఘట్టం అని ఆయన తెలిపారు. శనివారం యాదాదీశ్వరుని కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. శనివారం స్వామివారి సన్నిధిలో గడపడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు స్థానిక ఆర్డీఓ జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆయన దర్శన ఏర్పాట్లలో పాల్గొన్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు అర్చక స్వాములు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. అనంతరం ఆలయం వెలపల వకుళభరణం విలేకరులతో కాసేపు మాట్లాడారు. బలహీనవర్గాలు కుల గణన నిర్వహించాలని చిరకాలంగా కోరుతున్నారని, అది ఎలాంటి అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడానికి శక్తిని ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి మహత్తర ఘట్టంలో కులగరణ చేపట్టాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించే అవకాశం రావడం, ఇంటింటి సర్వే నిమిత్తం ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి అందజేసే కార్యాచరణలో భాగం అవడం జీవితంలో గొప్ప సంఘటనగా గుర్తుండి పోతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తన పదవి కాలం శనివారంతో ముగుస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించిన అంకితభావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీసీలలోని సంచార విముక్తి జాతులు కులాలు ఇప్పటికీ ఆధునిక అభివృద్ధిని అందుకోలేకపోతున్నారని కుల సర్వే పూర్తి అయ్యాక వచ్చిన సమగ్ర సమాచారంతో వారి జీవన ప్రమాణాలలో మెరుగుదల తీసుకురావాల్సిన బాధ్యతను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థలలో డెడికేటెడ్ కమిషన్‌గా బీసీ రిజర్వేషన్లను నిర్ణయించడానికి విశేషంగా కృషి చేశానని అయితే గడువు ముగియడం కారణంగా తుది నివేదిక ఇవ్వకుండానే నిష్క్రమించడం. కొంత ఇబ్బంది కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియ విజయవంతంగా ముగియాలని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు కోరుతున్న విధంగా ప్రజా ప్రాతినిధ్యం పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లుగా తన పదవి బాధ్యతలను కొనసాగించడానికి సహకరించిన రేవంత్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# దేవాలయంనందు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

దొంగిలించిన 9 గ్రాముల బంగారు వస్తువులు, 20 గ్రాముల వెండి వ స్తువులు, 80,000 రూపాయల విలువగల 1 గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, ఖర్చు చేయగా వారివద్ద మిగిలిఉన్న 54,500 రూపాయల నగదు, 4 హుండీలు, 2 ఫ్యాన్లు, 2 ఆంఫియర్లను ఆటో నెం. టిఎస్ యుఎఫ్ 6161, ఇట్టి నేరములో ఉపయోగించిన ఇనుపరాడ్డు, 2 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

**నేరస్తుల వివరాలు**

ఎ-1 కత్తుల యాదయ్య, (47) అంబేద్కర్‌నగర్ కాలనీ, కేశరాజుపల్లి గ్రామం తిప్పర్తి మండలం. ఎ-2 కత్తుల శివ (30) అంబేద్కర్‌నగర్ కాలనీ, కేశరాజుపల్లి గ్రామం తిప్పర్తి మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ నేరస్తులను పట్టుకోవడంలో నల్గొండ డిఎస్పీ కె. శివరాంరెడ్డి, పర్యవేక్షణలో నల్గొండి సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఎమ్. జితేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో వెంటకేశ్వర్లు, ఎస్ఐ మునుగోడు, సిసిఎస్ ఎస్ఐ శివ కుమార్, సిసిఎస్ హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, పుష్పగిరి, కానిస్టేబుల్ అస్రర్, ఇతర సిబ్బంది సహకారంతో నేరస్తులను పట్టుకోవడం జరిగింది. ఇట్టి నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# టీచర్ స్వరాజ్యలక్ష్మి పదవీ విరమణ, సంపత్, రాంబాబు బదిలీలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కలపల్లి యుపిఎస్ పాఠశాలలో టీచర్. స్వరాజ్యలక్ష్మి పదవి విరమణ చేశారు. పదవి విరమణ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. అదేవిధంగా బదిలీపై వెళ్లినటువంటి టీచర్ సంపత్, రాంబాబుకి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపెల్లి నర్సిరెడ్డి, ముద్దం రవి, అధ్యాపకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# హెడ్‌కానిస్టేబుల్ బసవయ్య పదవీ విరమణ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణ పోలీస్ స్టేషన్‌లో రిటైర్మెంట్ అవుతున్న హెడ్ కానిస్టేబుల్ బసవయ్యను ఎస్సై సతీష్ రెడ్డి. ఐడి పార్టీ శ్రావణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగినది. గత 32 సంవత్సరాలుగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి నేడు హాలియా పోలీస్ స్టేషన్ నుండి రిటైర్ అవుతున్నటువంటి బసవయ్య హెడ్ కానిస్టేబుల్‌ని హాలియా ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సన్మానించి. పోలీసు వాహనంలో సాదరంగా తన ఇంటి వద్దకు పంపించడం జరిగింది.

# రెండు తలలు, ఆరు కాళ్ళతో పుట్టిన దూడ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి బుచ్చయ్య అనే రైతు యొక్క గేదెకు శనివారము రెండు తలలతో, ఆరు కాళ్లతో దూడ పుట్టడంతో గ్రామంలో వింత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పశు వైద్యులు జమీల్, శ్యామ్, మహేష్ చందు భరత్ సహకారంతో 5 గంటల పాటు శ్రమించి గేదెకు వైద్యం చేసి దూడను బయటకు తీశారు.

# దేవరకొండలో రేషన్ బియ్యం పట్టుకున్న డిటి హనుమంతు శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః శనివారం దేవరకొండ నుండి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని విచారించగా నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం గువ్వలంపల్లికి చెందిన జగదీష్ గౌడ్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసిన ట్లు డిటి హనుమంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జగదీష్ గౌడ్‌ను విచారించగా దేవరకొండలోని రేషన్ షాపు ఊరుకొండ సత్యనారాయణ షాప్ నెంబర్ 12 రేషన్ డీలర్ ద్వారా బియ్యం సేకరించి బ్లాక్ మార్కెట్లు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇరువురిపై పోలీస్ కేసు నమోదు చేసి షాప్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

# ఉద్యోగ విరమణ సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వి.యుగంధర చక్రవర్తి శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది చక్రవర్తిని ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ చందా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చక్రవర్తిని ఘనంగా సత్కరించి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు కే.నాగిరెడ్డి, జి.సైదులు, వెంకటేశ్వర రెడ్డి, బి.శ్రీదేవి, సైదులు, రఫీ, ఫ్రాన్సిస్, యాదమ్మ, చంద్రకాంత్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



# కనుల పండువగా నాభిశిల ప్రధమ వార్షికోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో నాభిశిల (బొడ్రాయి) ప్రధమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు శనివారం వైభంగా జరిపారు. తెల్లవారుజాము నుండే మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించిబొడ్రాయికి పెద్ద ఎత్తున జలాభిషేకాలు జరిపి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, బొడ్రాయి కమిటీ అధ్యక్షులు హరికృష్ణ రెడ్డిలు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వంకా నాగేశ్వరరావు, చిత్తలూరి రజినీకాంత్, కందుల వెంకట నరసయ్య, దాచేపల్లి నరేష్, కుర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న పూర్ణచందర్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా పూర్ణచందర్ రావు ఉపాధ్యాయునిగా అంకితభావంతో, క్రమశిక్షణతో వృత్తి ధర్మాన్ని నెరవేర్చారని, ఉపాధ్యాయ వృత్తి తో పాటు ఎక్కడ పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేశారని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణయ్య, వీరారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కేతిరెడ్డిరామిరెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, రాజారాం, ప్రతాప్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులకు గాను ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి శనివారము ప్రకటనలో తెలిపారు. కోర్సుల వివరాలు ఎలక్ట్రీషియన్ (డొమెస్టిక్ )సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కాలపరిమితి ఆరు నెలలు, విద్యార్హత ఐటిఐ లేదా డిప్లమా పాస్ ,కంప్యూటర్ హార్డ్వేర్ మరియు సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ అండ్ సిసిటీవీ టెక్నీషియన్ కాలపరమితి ఆరు నెలలు, విద్యార్హత పదవ తరగతి పాస్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ జర్దోజి కిల్ట్ బాగ్స్ మేకింగ్ కాలపరిమితి ఆరు నెలలు విద్యారత 8వ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల 18 నుండి 25 సంవత్సరాలు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్ ,2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, ఇన్ కమ్ సర్టిఫికెట్‌లతో సెప్టెంబర్ 9న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని వారు తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి కూడా కల్పించనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న పూజారులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. వివిధ విభాగాల నుండి 47,29,156.


# పెన్షన్ విద్రోహ దినం

## ఎడ్ల సైదులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టిజిఇజెఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరుగు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జరుగు నిరసన కార్య్రక్రమం విజయవంతం చేద్దాం. టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ పిలుపు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ఉదయం10 గంటలకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం పురస్కరించుకుని సిపిఎస్, యుపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ టిజిఇజెఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా విజయవంతం చేయటానికి టిఎస్‌యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి (అవకాశం ఉంటే నలుపు డ్రెస్ ధరించి) నిరసన ప్రదర్శనకు రావాలి. వర్షం వచ్చిన గొడుగులతో గడియారం సెంటర్‌కు రావాలి. నిరసన ప్రదర్శన అనంతరం టీఎన్జీవోస్ భవన్ నల్లగొండలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లాలోని ఉద్యోగులను ఉపాధ్యాయులను టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరమాల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# కోరటికల్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటీకల్ గ్రామంలో ఇటీవల పలువురు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను శనివారం మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మునుగోడు ఎంఎల్ఏ ఆదేశాల మేరకు గ్రామంలోని బెల్ట్ షాపులను మూసివేయాల్సిందిగా మహిళలను, గ్రామ అభివృద్ధి కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, సిపిఐ నాయకులు మునుగోటి దయాకర్, కొరటికల్ గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



# కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి రుణమాఫీలో భాగంగా కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పాల్గొని కుటుంబ నిర్ధారణ దరఖాస్తులను పరిశీలించి ప్రతి ఒక్క రైతుకు రుణ మాఫీ జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నవనీత రైతులు పాల్గొన్నారు.


# హాస్టల్‌కు సొంత భవనాలు నిర్మించాలి

## కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ కుమార్ వెంటనే శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ దళిత బహుజన విద్యార్థినీ విద్యార్థుల ఎస్సీ ఎస్టీ సౌకర్యార్థం నలగొండ పట్టణంలో ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టుట గురించి సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేసి అధునాతనమైన లైబ్రరీని స్థాపించడం గురించి పై విషానుసారం తమరికి తెలియజేయునది ఏమనగా సబ్ ప్లాన్ నిధులలో భాగంగా గత పది సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లాకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్ మంజూరు కావడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టలేదు. మారుమూల ప్రాంతాలకు చెందిన వేలాది మంది నిరుద్యోగులు అధ్యభవనాల్లో అరకొర వసతులతో వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకుంటున్నారు ప్రధానంగా హాస్టల్ వసతి పట్టణానికి దూరంగా అదే భవనంలో ఏర్పాటు చేయడం వలన అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమిక్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందించ లేకపోయింది కనుక ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల సౌకర్యార్థం హాస్టల్ వసతితో కూడిన అధునాతమైన భవన నిర్మాణం చేయాలని మరియు సప్లై నిధులు మంజూరు చేసి వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌తో కూడిన గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎస్సీ, ఎస్టీ లెక్చరర్స్ యూనియన్ నాయకులు వేముల శేఖర్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల శివతేజ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మేళ్ళదుపలపల్లిలో బోర్ వేయించిన కాంగ్రెస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మండలం మేళ్ల దుప్పల పల్లి గ్రామంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీ మటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బోర్ వేయించారు. మంత్రి ఇటీవల గ్రామానికి రాగ ప్రజలు నీటి సమస్యపై మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో మంత్రి వెంటనే తన సొంత ఖర్చులతో బోరు వేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు శనివారం బోర్ వేశారు. మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్ కొబ్బరికాయ కొట్టగా బోరు ప్రారంభించారు.

### గ్రామపంచాయతీలో పని చేస్తూ చనిపోయిన

# కార్మికుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య శనివారం ఉదయం రెండు గంటలకు గుండెపోటుతో మరణించడం జరిగింది ప్రభుత్వం వెంటనే ఈ కుటుంబాన్ని ఆదుకొని ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు వెంటనే అందజేయాలని కోరారు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగస్తునికి పిఆర్సి వచ్చింది. రెండవ పియర్సి కూడా రావడానికి అవకాశం ఉంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి పిఆర్సి వర్తించలేదు కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని జేఆర్వోలుగా నియమిస్తానన్న ప్రభుత్వం అందులో గ్రామ పంచాయ తీలో చదువుకున్న కార్మికులందరికీ అర్హత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, నాయకులు మధు, లలిత, రాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ శనివారం హైదరాబాదులోని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న లక్కాడి తాజ్ మోహన్ రెడ్డి శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను మున్సిపల్ కార్యాలయంలో కలిసి శాలువా కప్పి బొకే అందజేసి సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసోజు నరసింహాచారి దోమకొండ సత్యనారాయణ పబ్బు నర్సింగ్ రావు ఏరువా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు హామీ ఇచ్చిన ఎంపీ, ఎమ్మెల్సీలు





వలిగొండ, మేజర్‌న్యూస్ : గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు హామీ ఇచ్చినట్లు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి వేములకొండ గుట్ట ఘాట్ రోడ్డు నుండి వెంకటాపురం మీదుగా పల్లెర్ల స్టేజి వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, అదేవిధంగా గ్రామంలోని పాఠశాల భవనము మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించగా తను కూడా పాఠశాల భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అడగగానే గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ ఎమ్మెల్సీలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కల రోశయ్య, కొత్త ఈరయ్య, జక్కల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రేపు సిపిఎం ప్లీనరీ విజయవంతం చేయండి



## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నలగొండ జిల్లా ప్లీనరీ సమావేశం సెప్టెంబర్ 2 సోమవారం ఉదయం 10 గంటలకు మిర్యాలగూడలో జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశానికి పార్టీ గ్రామ శాఖా కార్యదర్శులు, సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు, పూర్తికాలం కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని చెప్పారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని అన్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

# అభినవ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా జోగు రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక


అధ్యక్షులు జోగు రవీందర్


ప్రధాన కార్యదర్శి వేముల నరేష్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారము అభినవ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జోగు రవీందర్, ఉపాధ్యక్షుడు, సుంకి సాయికుమార్, ప్రదాన కార్యదర్శి వేముల నరేష్,కోశాదికారి వల్లాల బాలరాజు, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, సహాయ కోశాదికారి కొయ్యడ లింగస్వామి, క్రీడల కార్యదర్శి గుజ్జ పద్మరుషి, సిద్దుల దయాకర్, సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ, సభ్యులుగా వర్కాల గణేష్ కుమార్, గంజి నర్సింహ, విడెం పవన్ కుమార్, గుమ్మడి రమేష్, రచ్చ శేఖర్, జోగు లక్ష్మీనారాయణ, గంజి చంద్రశేఖర్, కారంపూడి బాలాజీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘము ఏర్పాటు చేసిన నుంచి సమానత్వమే మా బలం - సమాజ మార్పే మా ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటి వరకి సుమారు 6 లక్షల రూపాయలు విరాళాలు సేకరించి, 15 నిరుపేద బాధిత కుటుంబాలకు అందించటం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా ఇలాగే మరిన్ని మంచి కార్యక్రమలతో ముందుకు వెళ్తాము అని తెలియజేస్తూ యూత్ అభివృద్ధికి, వివిధ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి అందరికి కృతజ్ఞతలు.

# రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2024 -25 పోటీలు శనివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలోని శుభం గార్డెన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాసుల భానుచందర్ నిర్వాహణలో ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మొత్తం 28 జిల్లాల నుండి దాదాపుగా 200 మంది క్రీడాకారులు, క్రీడాకారినిలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంటులో యూత్ (బాలికలు బాలురు) సీనియర్, జూనియర్ (పురుషులు, స్త్రీలు) విభాగాలలో క్రీడాకారులు తమ తమ కేటగిరీలలో వారి వారి యొక్క అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు. ఈ పోటీలకు తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకిరి శృతి, జనరల్ సెక్రటరీ పుష్పాల వెంకటరమణ హాజరై ప్రారంభించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులు అక్టోబర్ నెలలో హిమాచల్ ప్రదేశ్‌లో జరగనున్న జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో పాల్గొనడానికి అర్హత పొందనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# కోదాడ డివిజన్ పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు

## నిండుకుంటున్న చెరువులు, వాగులు

## గత రెండు సంవత్సరాల తర్వాత ఇంత భారీ వర్షం పడడం ఇదే ప్రథమం

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పోలీసుల విజ్ఞప్తి

## రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లా కలెక్టర్ కార్యాలయం


కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో భారీ వరదలా ప్రవహిస్తున్న నీరు

కోదాడ, మేజర్‌న్యూస్ : తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కోదాడ డివిజన్ పరిధిలో భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో గత 20 రోజుల క్రితంపడిన వర్షాలకు చెరువులోకి కుంటలోకి నీరు రాకపోవనప్పటికీ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండుకుంటున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఇదే వర్షం నేడు కూడా కొనసాగితే కోదాడ పెద్ద చెరువుతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని చెరువులు,కుంటలు అలుగులు పోసే అవకాశం ఉంది. శనివారం రోజు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీలు నుండి పొంగిపొర్లి విధుల్లో మోకాళ్ళ లోతు నీరు ప్రవహించింది. ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి వెళ్లే పరిస్థితి లేకుండా అయింది. గత రెండు సంవత్సరాలలో తుఫాను తోఇన్ని రోజులుగా భారీ వర్షం కురవడం ఇదే ప్రథమం. మూడు నాలుగు రోజులపాటు తుఫాన్ కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆరు రోజుల్లో జరగనున్న వినాయక చవితి పై తుఫాను ప్రభావం పడే అవకాశం ఉంది. తుఫాన్ ప్రభావం మిట్టపైర్లపై పడే అవకాశం ఉందని పలువురు రైతులు వాపోతున్నారు.

***సూర్యాపేట జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ***

జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల సహాయార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు కార్యాలయం నుండి ప్రకటించారు. వర్షాల వల్ల ఎలాంటి సహాయం కావాలన్నా 6281492368 నెంబరుకు ఫోన్ చేయాలని, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

***పోలీసుల విజ్ఞప్తి***

రాత్రి నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు డివిజన్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలకు వాగులు, చెరువులు నిండి గ్రామాలకు వచ్చే అవకాశం ఉందని, చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలు, పురాతనమైన శిధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని, విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్‌కు ఫోన్ చేసి స్థానిక పోలీస్, రెవెన్యూ, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు వివరాలు

## ఎస్ఐ పి.మల్లయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఈనెల 7వ తేదీ నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ ఇన్‌స్టాలేషన్ కోసం, ఆన్‌లైన్‌లో అప్లికేషన్ అప్లై చేసుకొని అట్టి అప్లికేషన్ ఫారంను ప్రింట్ తీసుకుని ఆర్గనైజర్ ఆధార్ కార్డు జత చేసి పోలీస్ స్టేషన్‌లో పూర్తి వివరాలతో ఇవ్వాలని, ఎస్ఐ, పి.మల్లయ్య తెలిపారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి

## బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మున్సిపాలిటీ ప్రజానీకానికి మున్సి పాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో 48 వార్డుల్లో ఉన్న ప్రజలందరూ ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని చెత్తను, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని అలాగే మీ చుట్టుపక్కల ఏదైనా సమస్య ఉన్నచో ఎమ్మటే నాకూ గాని మీ వార్డు కౌన్సిలర్‌కి లేదా మున్సిపల్ సిబ్బందికి లేదా మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తున్నాను. ఈ వర్షాకాలంలో విష జ్వరాలు వ్యాపిస్తున్నందువలన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని మీ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని నల్లగొండ మున్సిపాలిటీ ప్రజానీకానికి చైర్మన్ తెలియజేయడమైనది.

# అకాల వర్షాల వల్ల పట్టణ ప్రజలు ఇబ్బంది పడకుండా ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి పట్టనప్రజలకు తెలియచేయునది ఏమనగా (మన్సూన్ ప్రిపేర్ ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్) మన యాదగిరిగుట్ట మున్సిపల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. గత రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాతావరణ శాఖ వారి సూచనల మేరకు ఇంకా 72 గంటలు అంటే 3రోజులు వర్షాలు వున్నాయని తెలపడం జరిగింది. కావున పట్టణ ప్రజలు వర్షాల వల్ల ఇబ్బందులు పడకూడదని ఎవరికైనా ఇబ్బంది ఉన్నవాళ్లు అంటే వరద నీరు ఇళ్లలోకి రావడం లేదా కాలనీ రోడ్డు అంతా కూడా నీటితో మునిగిపోవడం ఎవరిదైనా పాత ఇల్లు ఉంటే ప్రమాదం సంభవించి ఇల్లు కూలడం అటువంటి సంఘటనలు సంభవించినపుడు ఈ యొక్క క్రింద తెలిపిన మన్సూన్ ప్రిపేర్ ఎమర్జెన్సీ స్పెషల్ టీమ్స్ సభ్యులు (ఎమర్జెన్సీ) నంబర్స్‌కి ఫోన్ చేయగలరు మీరు ఎమర్జెన్సీగా ఫోన్ చేయవలసిన ఫోన్ నంబర్స్ శానిటేషన్ ఎస్ఐ కిరణ్ బాబు 9182601092 ఫోన్ చేయగలరు. శానిటేషన్ జవాన్ బూడిద కుమార్ 8977538819, సి.హెచ్.రాజు 9989906528, ఇటుకల గణేష్ 6302916839, హరి బాబు 9000690473, ఈశ్వర్ 9573541621"దిలీప్ 9542143648, వెంకటేష్ 9603849012కు కూడా ఫోన్ చేయగలరు. ఎమర్జెన్సీ ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ యాదగిరిగుట్ట ఏఇ సురేందర్ నాయుడు 9440813589, మున్సిపల్ స్ట్రీట్ లైట్స్ యొక్క కరంటు వైర్లు ఊడిపోవడం లాంటి ఇబ్బంది ఉన్నవాళు లైటింగ్ సిబ్బంది. సభ్యన్ మల్లేష్9989085400, తాటీకొండ బాలరాజు 9951066799, గడ్డమిది మధు9550171090, బూడిద రాజేష్ 8977538819 ఫోన్ చేయగలరు. వాటర్ సెక్షన్ నుండి బూడిద అంబేత్కర్ 7799186411 ఆవుల మహేష్ 9676890138, పట్టణ ప్రజలు ఇ అకాల వర్షానికి జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ పాలకవర్గం తెలియచేయడం జరుగుతుంది అదేవిధంగా చైర్మన్ కమిషనర్, వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు, కోప్షన్ సభ్యులకు అందరికీ ఫోన్ చేయండి.

# శాలిగౌరారం మండల డిటిఎఫ్ నూతన కార్యవర్గం

శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం మండల డిటిఎఫ్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక జిల్లా ఉపాధ్యక్షుడు బి. వెంకటేశం అధ్యక్షతన జరిగాయి. అధ్యక్షులుగా బందెల సైదులు, ఉపాధ్యక్షులుగా కె. మహేశ్వర్, వి. మల్లిఖార్జున రావు, ఎన్. రజిత, నహీం ఉన్ని, ప్రధాన కార్యదర్శిగా కోక యాదగిరి, కార్యదర్శులుగా బి. అంజయ్య, చివుట జ్యోతి, ఎండి తహరుల్లా, బి. వినయ్ కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా బి. వెంకటేశం, మారోజు వెంకన్న ఎన్నికయ్యారు.

# మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా మున్వార్ అలీ



చండూర్ మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా యం.డి. మున్వార్ అలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్‌గా పనిచేసిన వెంకట మణికిరణ్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. నూతన కమీషనర్ హాలియా మున్సిపాలిటీ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# నియోజకవర్గ కేంద్రంలో వారినికి ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహించాలి

## మంత్రి ఉత్తమ్‌కి సీపీఐ వినతి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో వారినికి ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు ఆలకించాలని మంత్రి ఉత్తమ్‌కి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంల ప్రజా భవన్‌లో పార్టీ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి తొమ్మిది నెలలే అయినప్పటికీ అభివృద్ధిని పరుగులు తీయించడాన్ని సిపిఐ అభినందిస్తుందని అయితే సామన్య ప్రజలు మంత్రిని కలుసుకోవడం కోసం కొంత ఇబ్బందిగానే ఉందని దానిని గమనించి హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో వారినికి ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు ఆలకించాలని మంత్రి ఉత్తమ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఉన్నారు.

# సీత రామ స్వామి అనుగ్రహం పొందాలి

## రమావత్ రవీంద్ర కుమార్



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః ప్రతి ఒక్కరు సీత రామ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్‌ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శని వారం నేరేడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో సీతారామ స్వామి దేవాలయం ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ఎంపిపి అరెకంటి ముత్యాలమ్మ రాములు, మాజీ సర్పంచ్ బషీర్, పేర్వాల వెంకటయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీ కానీ రైతులు కుటుంబ నిర్ధారణ సర్వేకు అందుబాటులో ఉండాలి

## వ్యవసాయ అధికారి సరస్వతి పద్మజ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఋణమాఫీ కానీ రైతులు కుటుంబ నిర్ధారణ సర్వేకు అందుబాటులో ఉండాలి అని రైతులను కోరారు.శనివారం మండలంలోని దుబ్బకాలువ గ్రామంలో రేషన్ కార్డులేని రైతుల రుణ మాఫీ కుటుంబ నిర్ధారణ వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి సర్వే చేశారు.ఈ సందర్భంగా ఆమె పంట రుణమాఫీకి సంబంధించి కుటుంబ సభ్యుల నిర్ధారణ కావాలిసిన వాళ్ల వివరాలను పరిశీలించారు.అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసి పంట రుణ మాఫీ యాప్ నందు వారి యొక్క వివరాలను పొందుపరిచడం జరుగుతుంది అన్నారు. వ్యవసాయాధికారులు షెడ్యూల్ ప్రకటించిన తేదీలలో రైతులు సంబంధిత కుటుంబ సభ్యులు అందరు అందుబాటులో ఉండి వ్యవసాయాధికారి తెలియజేయాలని సూచించారు. ఇప్పటి వరకు మండలంలో చోల్లెడు, ఎలగల గూడెం, దుబ్బ కాలువ గ్రామాలలో 126 మంది రైతుల కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించి యాప్ లో పొందు పరచడం జరిగింది తెలిపారు. కార్యక్రమములో దుర్గాభవాని,రైతులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఘనంగా కొల్లి కరుణ ఉద్యోగ విరమణ అభినందన సభ




రాజాపేట, మేజర్‌న్యూస్ ః రాజాపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా చక్కటి విద్యాబోధన చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయుల మన్ననలు పొంది వృత్తికి గౌరవాన్ని, గుర్తింపు తెచ్చిన కొల్లి కరుణ ఉద్యోగ విరమణ అభినందన సభ ఘనంగా జరిగింది. శనివారం పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంకు స్వాగత వచనములు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఇప్ప సంజీవులు ముఖ్య అతిథులుగా సీఎంవో పెసరులింగారెడ్డి, మండల నోడల్ అధికారి చందా రమేష్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ టి. రేణుక, రిటైర్డ్ ఎంఈవో బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, పాకాల క్రిస్టఫర్, అన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ బృందం, విద్యార్ధులు స్నేహితులు పిల్లల తల్లిదండ్రులు, జర్నలిస్టులు పాలొన్ని సత్కరించారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం మేజర్ న్యూస్ః తమ చిన్ననాటి మిత్రుడికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. శాలిగౌరారం మండలం వల్లాల జెడ్పి ఉన్నత పాఠశాల 1986-87 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు గ్రామానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు బింగి వీరయ్యకు బాసటగా నిలిచారు. పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్న వీరయ్య తల్లి బింగి లింగమ్మ (70) ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు స్నేహితులంతా కలిసి 25,000 రూపాయలు బింగి వీరయ్యకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు, జి. సత్తయ్య, కె. వెంకన్న, ఎ. సురేష్, బి. శ్రీనివాసులు, కె. నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనానికి

# రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మిర్యాలగూడ రాక

మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడలో క్రిస్టియన్ మైనార్టీ సమస్యలు పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటలకు హౌసింగ్ బోర్డ్‌లోని శ్రీ విజయ గార్డెన్‌కు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీసక్ జాన్ రానున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరవుతున్నారు. ముఖ్య ప్రసంగీకులు కాటం రాజ్, వినయ్ దీపక్, హైదరాబాద్ వారిచే ప్రసంగం ఉంటుంది గనుక మిర్యాలగూడ నియోజవకర్గంలోని దామరచర్ల అడవిదేవులపల్లి మాడుగులపల్లి వేములపల్లి గ్రామల ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముండ్ల గిరి కాంతయ్య కార్యదర్శి చిలక విద్యాసాగర్ పేర్కొన్నారు.ట

# జాబ్‌మేళలో 16 మంది అభ్యర్థుల ఎంపిక

నల్గొండ జిల్లా బ్యూరో



జిల్లా ఉపాధ కల్పన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మినిజాబ్‌మేళ విజయవంతంగా పూర్తయింది. ఈ జాబ్ మేళలో మూడు ప్రముఖ కంపెనీలు హాజరు కాగా మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 16 మంది ప్రాథమికంగా ఎంపిక కాగా సాన్‌సాయ్, వెస్టీజ్ సంస్థలలో మొత్తం 14 మంది ఉద్యోగం సాధించారు. ఉద్యోగం పొందిన వారికి ఉపాధి కల్పనా కార్యాలయం జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి నియామక పత్రాలను అందజేశారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది.

# ఆగని వానలు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

## ఆంధ్ర ప్రాంతం నుండి వాహనాల రాకపోకలు బంద్

## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

## స్కూల్ విద్యార్థులను ట్రాక్టర్లో దాటించిన వైనం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సహాయ చర్యలకు సిద్ధంగా ఉన్నాం

## ఎస్సై సైదిరెడ్డి



చింతలపాలెం మేజర్ న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతలపాలెం మండలంలోని వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఆంధ్ర ప్రాంతం నుండి వాహనాల రాకపోకలు స్తంభించడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దొండపాడు గ్రామంలోని ఎర్రవాగు వద్ద ఉదయం నుండి భారీగా వరద నీరు రావడంతో వాహనాలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. స్కూల్ విద్యార్థులను అతి కష్టంతో ట్రాక్టర్ మీద తీసుకొచ్చిన వైనం వజినేపల్లి కర్తవాగు వరద ఉధృతి భారీగా రావడంతో నిత్యం ఆంధ్ర ప్రాంతం నుండి వాహనాల రద్దీతో ఉండే ఈ ప్రాంతం పూర్తిగా స్తంభించింది. గుడిమల్కాపురం దొండపాడు వెళ్లే రోడ్డు వద్దగల బ్రిడ్జి నందు భారీగా వరద నీరు ప్రవహించడంతో ఇక్కడ కూడా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ బ్రిడ్జి సమీపాన దళితుల స్మశాన వాటిక ఉండడంతో ఇక్కడ వాహనాల భారీగా వరద నీరు రావటం వలన స్మశాన వాటిక వద్ద కళేబరాలతోపాటు పూర్వీకుల జ్ఞాపకాల కోసం కట్టిన కట్టడాలు కూడా కొట్టుకుపోయి ఇబ్బందులు ఎదరవుతున్నాయి. కావున సంబంధిత అధికారులు స్మశాన వాటికకు ప్రహరీ గోడ వెంటనే కట్టించి ఆదుకోవాలని దళిత సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ చింతలపాలెం మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ కోరుతున్నారు. ఈ భారీ వర్షానికి మండలం చుట్టూ ఉన్న వాగులు పొంగిపొర్లుతుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చింతలపాలెం మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటికి రావద్దని ఎస్సై సైదిరెడ్డి తెలియజేశారు.

# ఎడతెరిపి లేని వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## బిఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లాలో ఎడతెరిపి లేని వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు తెలిపారు. ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు వ్యక్తం చేశారని ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయని, దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని వర్షాలు తగ్గే వరకు ప్రజలు రోడ్లపైకి రావొద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ముత్యాలమ్మకు పూజలు

## గుడి నిర్మాణ దాత మెండు దీపిక ప్రవీణ్ రెడ్డిలకు సన్మానం



మర్రిగూడ మేజర్ న్యూస్: మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ముత్యాలమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. డప్పు చప్పుల మధ్య గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ నిర్మాణ దాత మెండు దీపికా ప్రవీణ్ రెడ్డి గ్రామ ప్రజలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుడి నిర్మాణ దాత మెండు దీపిక ప్రవీణ్ రెడ్డిలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు తదితరులు భారీగా హాజరయ్యారు.

# గురువుకు ఆత్మీయ సన్మానం



మర్రిగూడ మేజర్ న్యూస్: తల్లి, తండ్రి తర్వాత అంతటి సముచిత గౌరవం లభించేది ఉపాధ్యాయులకే, పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు బదిలీపై వేరొక చోటికి వెళ్లి కొంత కాలం తర్వాత అప్పటి విద్యార్థులకు కనిపిస్తే ఆ విద్యార్థుల ఆనందానికి అవధులు ఉండవు. అటువంటి సంఘటనే మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి పాఠశాలలో చోటుచేసుకుంది. తమ్మడపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన అప్పటి ఉపాధ్యాయులు శ్రీరేఖ తమ్మడపల్లి గ్రామానికి వచ్చిన విషయం తెలుసుకుని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చెల్లం పాండురంగారావుతో పాటు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గతంలో ఆమె పాఠశాలకు చేసిన సేవలు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన వైనాన్ని గుర్తుచేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. టీచర్ శ్రీ రేఖ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా శంకర్ రావు, శ్రీలత, కొట్టం శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు చెల్లం నర్సింగరావు, శివ అనిల్, కొట్టం సరిత, హుస్సేన్, రమేష్, పవన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకి పోలీసు అధికారులు క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ అన్నారు. శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన తె లంగాణ రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా స్వాగతం పలికేందుకు అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కేవలం దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టే అనుమతి ఇవ్వకుండా పోలీసు ఉన్నత అధికారులు దళిత ఎమ్మెల్యేను అవమానించారన్నారు. దీనిపై రాష్ట్ర డిజిపి వెంటనే విచారణ చేయాలని ఎమ్మార్పీఎస్ తరుపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బట్ట శ్రీనివాస్, సిరిపంగి పరమేష్, కారుపాటి అంబేద్కర్ బోడ అరుణ్ తోటకూరి పరశురాం, మాచర్ల ప్రతాప్ మందుల అజయ్, గుండ్లపల్లి సాయి మాదిగలు పాల్గొన్నారు.



# వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఏవో



నకిరేకల్, మేజర్‌న్యూస్ : రుణమాఫీ, కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ నకిరేకల్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా రుణమాఫీ గ్రీవెన్స్ దరఖాస్తుల పరిశీలన, రేషన్ కార్డులేని వారికి కుటుంబ సభ్యులు నిర్ధారణ ఏ విధంగా జరుగుతున్నదో పరిశీలించడం జరిగింది. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆధార్లో ఒక విధంగా బ్యాంక్ ఎకౌంట్లకు మరోవిధంగా పేరు ఉంటే ఆయన రుణమాఫీ బ్యాంకులకు వెళ్లి సరి చేసుకోమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో మహమ్మద్ జానిమియా, ఏవోలు ఎ. లింగయ్య, ఎస్‌కె ఇదియాతుల్లా, ఎండి మోపిన్, బిటియం విక్రమ్, సందీప్ కుమార్, రైతులు టేకుల మధుకర్ రెడ్డి, సత్తిరెడ్డి, రాచకొండ వెంకన్న, మహమ్మద్ శంషుద్దీన్, ఎస్‌కె సలీం పాషా తదితర రైతులు పాల్గొన్నారు.

# దాసారంలో డ్రైనేజీ లేక సీసీ రోడ్డుపైకి వర్షపు నీరు





నేరేడుచర్ల మేజర్ న్యూస్: మండలంలోని దాసారం గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి డ్రైనేజీ కాలువ లేకపోవటం వల్ల వర్షం వచ్చినప్పుడు వర్షపు నీళ్లు సిసి రోడ్డుపైకి రావటం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పీ మండల అధ్యక్షులు బాబురావు తెలిపారు. గతంలో ఈ రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభం దగ్గర కరెంట్ షాక్‌తో ఒకరు మృతి చెందాడని, అయినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విచారం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ మండల ఆఫీసులలో ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

# ఈదురు గాలుల వర్షంతో నేలకొరిగిన పత్తిపంట



రాజాపేట మేజర్ న్యూస్: రాజాపేట మండలంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈదురు గాలుల వర్షం కొనసాగడంతో పత్తి పంట నేల కొరగడంతోపాటు పలుచోట్ల కూలిపోయాయి. రాజాపేట మండల కేంద్రానికి చెందిన రైతు గాండ్ల నర్సింగరావు సేద్యం చేసిన మూడు ఎకరాల పత్తి పంట ఈదురుగాలుల వానతో నెలకొరిగింది. అదేవిదఃగా గట్టుపైన ఉన్న పెద్ద వేపచెట్టు కూలిపోయింది. దీంతో తాను ఎంతో నష్టపోయినట్లు బాధిత రైతు నర్సింగరావు చెప్పారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి నెలకొందని ప్రభుత్వం అధికారులు న్యాయం చేయాలని కోరారు.

సూర్య


# కన్నుల పండుగగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం





భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర స్వామి పూజ, అభిషేకం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన శ్రావణమాసం సందర్భంగా శనివారం వందలాదిమంది భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆఖరి శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ పూరే లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కొండపైకి వచ్చిన భక్తులు గణపతి దేవాలయం, శివాలయం, ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం కొండపైకి వందలాది మంది భక్తులు వస్తుంటారని వారికి మంచినీటి వసతి కల్పించాలని వచ్చిన భక్తులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ గౌడ్, నాగేష్, బావర్జి, పోల అశోక్, పులి, నర్సిరెడ్డి, గోడకండ్ల గ్రామపంచాయతీ కారోబార్ మహేష్ ఉన్నారు.

# ఘనంగా బోనాలు

చండూర్ మేజర్ న్యూస్ః రజకుల కులదైవమైన శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని 6వ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ పట్టణంలో అంగరంగ వైభవంగా బోనాలు, డప్పు చప్పుళ్ల వాయిద్యాలతో ధూపదీప నైవేద్యంతో స్వామివారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు, నైవేద్యం సమర్పించారు.



# ఘనంగా వీడ్కోలు సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శనివారం వ్యవసాయ శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన యాదగిరిగుట్ట డివిజన్ ఎడిఎ, మండల ఎఒలు, ఎఈఒలకు మాసాయిపేట రైతువెదికలో ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతు రైతులకు సేవ చేయడం గొప్ప అవకాశం అని అది అత్యుత్తమ సేవ అని చెప్పారు. అలాగే యాదగిరిగుట్ట డివిజన్ పూర్వపు ఎడిఎ పద్మావతి రైతులకు మంచి సేవలు అందించారని డివిజన్ ఉద్యోగులతో సౌమ్యంగా ఉండి పని చేయించి ఉద్యోగులలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అలాగే బదిలీ అయిన మండల వ్యవసాయ అధికారులకు, ఏఈఓలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా వచ్చిన ఏడీఏ శాంతి నిర్మలకి ఏఓలకు ఏఈఓలకు అభినందనలు తెలిపారు. బదిలీ పై ఆలేరు వెళ్లిన ఏడీఏ పద్మావతి మాట్లాడుతు యాదగిరిగుట్ట డివిజన్‌లో పని చేయడం గొప్ప అవకాశం గా భావిస్తున్నని అన్నారు, తన తోటి అధికారులను కుటుంబ సభ్యులుగా భావించి పని చేశామని డివిజన్ ను ఉన్నత స్థాయి కి తీసుకెళ్ళమని అన్నారు. తనకు సహకరించిన అధికారులకు, రైతులకు, సీడ్ షాప్ డీలర్ లకు ,ప్రెస్ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే బదిలీ అయిన ఏఓలు రాజపేట- మాధవి ,మోటకొండూరు సుజాత, యాదగిరిగుట్ట రాజేష్, తుర్కపల్లి దుర్గేశ్వరి మాట్లాడుతు వారికి సహకరించిన అధికారులకు, రైతులకు, సీడ్ షాప్ డీలర్ లకు, ప్రెస్ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డివిజన్ ఏడీఏ శాంతి నిర్మల, యాదగిరిగుట్ట ఏఓ సుధారాణి, తుర్కపల్లి ఏఓశ్రీ ఉమ, డివిజన్ ఏఈఓలు, సీడ్ అండ్ ఫెర్టిలేజర్ షాప్ యాజమానుల జిల్లా సెక్రటరీ పబ్బ సతీష్, సీడ్ షాప్‌లో యాజమానుల, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీని సందర్శించిన ఎంపిడివో పి.కరుణాకర్ రావు



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నాడు ఎంపిడివో పి. కరుణాకర్ రావు అడవిదేవులపల్లి గ్రామంలో పిహెచ్‌సి సెంటర్‌ను సందర్శించి సంబంధిత కేసులు రిజిస్టర్, మాత్రలు స్టాక్ రిజిస్టర్ పరిశీలించి వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని చెప్పడం జరిగింది. తదుపరి ఎంపిపిఎస్ పాఠశాల పరిశీలించి మధ్యాహ్న భోజనం పరిశీలించనైనది. పారిశుద్య విషయమై పరిసర ప్రాంతాలు పరిశీలించడం జరిగింది. అట్టాగే గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీలో తిరిగి పారిశుద్య విషయమై మురికి కాల్వలను పరిశీలించడం జరిగింది. అట్లాగే అక్కడ కొన్ని ఇండ్లకు సందర్శించి వారితో వ్యక్తిగత శుభ్రత పాటించాలని అట్లాగే దోమ తెరలు వాడాలని అవగాహన కల్పించడం జరిగింది. వీరితో ఎండి మోహసీన్ బిన్ మహ్మద్, ఎంపివో వై. ఉమ మహశ్వర్ , సివో బాలకృష్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసినందుకు

# సీఎంకి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. టిటిడి తరహాలో యదగిరిగుట్టలో టెంపుల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం యదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ టిటిడి తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. టిటిడి అనుసరించిన తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ద్వారా స్వయం ప్రతిపత్తి, విధి విధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడం ద్వారా యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అదృష్టంగా బావిస్తున్నామన్నారు. దీంతోపాటు యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో యాదాద్రి ఆలయ అభివృద్ధి పనులు చాలా వరకు అర్థవంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని, ఇప్పటి వరకు జరిగిన పనులపై నివేదికను అందించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి కూడా ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టూరిజంలో భాగంగా యాదగిరిగుట్టలో అన్ని సౌకర్యాలు, అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖ నాయకత్వంలో ఇప్పటికీ పూర్వ వైభవం కోసం అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.

# ప్రతి ఒక్కరు గ్రామ దేవతల అనుగ్రహం పొందాలి

## - దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ అమ్మవారి ముత్యాలమ్మ అనుగ్రహం పొందాలని గ్రామ పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా శనివారము అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో బోనాల పండుగ సందర్భగా గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ అమ్మవారికి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు గ్రామ పెద్దలు తదితరులున్నారు. ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

